24 నుంచి టీసీసీ పరీక్షలు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19: రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్వహిస్తున్న టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు (టీసీసీ) పరీక్షలు ఈనెల 24 నుంచి ప్రారంభమవుతాయని తెలంగాణ ఆర్ట్, వర్క్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాడూరి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 నుంచి 27వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డ్రాయింగ్ లోయర్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు హయ్యర్ గ్రేడ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఇతర వివరాలకు www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు.

తల్లి ఒడికి చేరిన శిశువు

- మహిళతోపాటు జమ్మికుంటకు చెందిన డాక్టర్ అరెస్టు
- 16 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు



కిడ్నాప్ అయిన శిశువును వారి తండ్రికి మనోజ్‌రామ్‌కు అప్పగిస్తున్న ఏసీపీ నరేందర్

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 19: కరీంనగర్ మాతాశిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్) నుంచి శిశువును మహిళ అపహరించుకుపోయిన కేసును పోలీసులు 16 గంటల్లో ఛేదించారు. ఈ మేరకు కరీంనగర్ టౌన్ ఏసీపీ జి నరేందర్ సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం..... బీహార్ రాష్ట్రం ముజఫర్ జిల్లాకు చెందిన మనోజ్‌రామ్, నర్మద ఆసిఫ్‌నగర్‌లో నివాసం ఉంటూ ఓ గ్రానైట్ క్వారీలో పనిచేస్తున్నారు. నర్మద ఈ నెల 16న కరీంనగర్ ఎంసీహెచ్‌లో చేరి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆమెకు ఫిట్స్ రావటంతో ఐసీయూలో చికిత్స అందిస్తూ శిశువుకు ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు మెటర్నిటీ వార్డులో తండ్రి మనోజ్‌రామ్ సంరక్షణలో ఉంచారు. ఆదివారం ఉదయం శిశువుకు సూర్యరశ్మి అందించేం దుకు వార్డు బయటకు తీసుకువచ్చి 9:30 గంటల సమయంలో టిఫిన్ చేసేందుకు మనోజ్‌రామ్ బయటకు వెళుతూ అతని సోదరుడి కొడుకును శిశువుకు కాపలాగా ఉంచాడు. ఉదయం 9 గంటలకు పెద్దపల్లి జిల్లా తక్కళ్లపల్లికి చెందిన బొమ్మ అలియాస్ ముక్కెర కవిత అలియాస్ పద్మ(35) ఎంసీహెచ్‌కు చేరుకుని ఎవరైనా శిశువును అపహరించుకుపోవాలని చూస్తూ హాస్పిటల్ మొత్తం తిరిగింది. మెటర్నిటీ వార్డు బయట శిశువుతో ఒక బాలుడు కనిపించడంతో అక్కడికి వెళ్లిన కవిత బాలుడితో మాట్లాడి వాక్సిన్ వేయాలని చెప్పి శిశువును తీసుకుని హాస్పిటల్ బయటకు వచ్చింది. బాలుడు కూడా ఆమె వెంట వెళ్లాడు. ఆటో వద్ద కొద్దిసేపు ఉండి బాలుడికి కొంత డబ్బు ఇచ్చి శిశువును తీసుకుని హాస్పిటల్ పక్క నుంచి మంచిర్యాల చౌరస్తాకు చేరుకుని అక్కడ ఆటో మాట్లాడుకుని బస్టాండ్‌కు వెళ్లింది.

● కరీంనగర్ టు జమ్మికుంట..

బస్సులో జమ్మికుంటకు చేరుకుని, అక్కడ తనకు పరిచయం ఉన్న డీహెచ్‌ఎంఎస్ డాక్టర్ ఎర్రమరాజు జగ్గంరాజు వద్ద శిశువును చూపించిన అనంతరం తక్కళ్లపల్లి తన ఇంటికి చేరింది. కవిత స్వగ్రామం కాల్వశ్రీరాంపూర్ మండలం జొన్నల మల్యాల కాగా మొదటి భర్తతో 15 ఏళ్ల ఒక బాలిక ఉంది. ఆమె అతనితో విడాకులు తీసుకుని అశోక్‌ను రెండో వివాహం చేసుకుంది. కవిత అత్తతో కలిసి తక్కళ్లపల్లిలో ఉంటుంది. రెండో భర్త హైదరాబాద్‌లో ఉంటుండగా కొద్ది నెలలుగా కవిత వద్దకు రావడంలేదు. కవితకు అబార్షన్ కావడంతో పిల్లలు పుట్టే అవకాశం లేకుండా పోయింది. దీంతో కవిత తనకు పరిచయం ఉన్న జమ్మికుంటలోని డాక్టర్ ఎర్రమరాజు జగ్గంరాజును సంతానం కోసం సంప్రదించింది. హన్మకొండ లేదా కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లమని, అక్కడ శిశువులను కొనుగోలు చేయవచ్చని, అపహరించవచ్చని అతడు సలహా ఇచ్చాడు. తన భర్త తనతో కాపురం చేయాలంటే తనకు శిశువు జన్మించిందని చెప్పి నమ్మించేందుకు రోజుల వయస్సు కలిగిన శిశువును అపహరించుకుపోవాలని నిర్ణయించుకున్న కవిత ఆదివారం ఉదయమే ఎంసీహెచ్‌కు వచ్చి తన ప్లాన్‌ను అమలు చేసింది.

● సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా..

ఉదయం 10 గంటల సమయంలో ఎంసీహెచ్ నుంచి శిశువు అపహరణకు గురైనట్లు తల్లి నర్మద ఫిర్యాదుతో సీపీ అభిషేక్ మొహంతి మానిటరింగ్‌లో టౌన్ ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో కరీంనగర్, జమ్మికుంటకు చెందిన 5 పోలీసు టీంలు రంగంలోకి దిగి అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో శిశువుతో పాటు నిందితురాలు కవితను తక్కళ్లపల్లిలోని ఆమె ఇంటిలో అరెస్టు చేశారు. తక్షణమే స్పందించిన పోలీసులు సీసీ కెమెరాలు, ఇతర ఆధునిక టెక్నాలజీతో నిందితురాలి మొబైల్ ఫోన్ ఆధారంగా ఆమె కదలికలను నిమిషనిమిషానికి తెలుసుకుని అర్ధరాత్రి వెంటాడి పట్టుకున్నారు. శిశువును అపహరించిన నిందితురాలు కవితతోపాటు ఆమెకు సలహా ఇచ్చి సహకరించిన డాక్టర్ ఎర్రమరాజు జగ్గంరాజుపై కిడ్నాప్, ఇతర సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి, అరెస్టు చేసి జైలుకు పంపించారు. శిశువును తల్లి దండ్రులకు క్షేమంగా అప్పగించారు. ఈ సంఘటనలో శిశువు కుటుంబ సభ్యు లకు ఎలాంటి ప్రమేయం లేదని ఏసీపీ తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ఎంసీహెచ్‌లలో సెక్యూరిటీపై త్వరలో ఆసుపత్రి అధికా రులతో సమావేశమై చర్యలు చేపడుతామని ఏసీపీ నరేందర్ తెలిపారు. అవుట్‌పోస్టు ఏర్పాటు విషయంపై కూడా చర్చిస్తామన్నారు. సమావేశంలో ఏసీపీతో పాటు రెండో ఠాణా సీఐ వెంకటేశ్, స్పెషల్‌బ్రాంచి సీఐ సృజన్‌రెడ్డి, జమ్మికుంటసీఐ రవికుమార్, టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ కిరణ్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

కారు, కమలం కలుస్తాయా?



జిల్లాలో జోరుగా చర్చ .. కలిస్తే సంజయ్ సీటు పదిలం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించబోతున్నాయా.. కారు.. కమలం.. కలిసి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయనున్నాయా.. చేస్తే ఇక్కడి లోక్‌సభ స్థానాల పరిస్థితి ఏమిటి.. అనే విషయం జిల్లావ్యాప్తంగా జోరుగా చర్చ ప్రారంభమైంది. ఆంధ్రజ్యోతిలో ఆదివారం ప్రచురితమైన ఆర్కే కొత్తపలుకు కాలమ్‌లో కారు.. కమలం.. కలిస్తే ఆర్టికల్ రాజకీయ ప్రకంపనాలను సృష్టిస్తున్నది. దీనికి బలం చేకూర్చుతున్న విధంగా ఎన్డీఏతో కలిసొచ్చే భాగస్వామ్య పక్షాలు మంగళవారం నుంచి వారంరోజులపాటు ఢిల్లీలో అందుబాటులో ఉండాలని బీజేపీ అగ్రనేతల నుంచి రహస్య సమాచారం అందిందని, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఢిల్లీకి వెళ్లనున్నారనే వార్త సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ కలిసి పోటీ చేయడం ఖాయమనే అభిప్రాయం బలంగా వినిపిస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే ఈ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉన్నదని ప్రచారం జరిగింది. బీఆర్‌ఎస్‌తో బీజేపీ కలిస్తే రెండు పార్టీలకు ఈ ఎన్నికల్లో లాభం చేకూరవచ్చనే అభిప్రాయంతో జాతీయ నాయకత్వం అందుకు ఒకడుగు ముందుకు వేసిందని చెబుతున్నారు. రాష్ట్ర నాయకులు రెండు పార్టీలు కలిసి పోటీచేసే అవకాశమే లేదని చెబుతున్నా ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉండడంతో రాజకీయంగా జోరుగా చర్చ సాగుతోంది. రాష్ట్రంలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీచేస్తే బీజేపీ ప్రస్తుతం ఉన్న నాలుగు సిట్టింగ్ స్థానాలను కోరుకోవడంతోపాటు మరో నాలుగు సీట్లను అడిగే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సిట్టింగ్ స్థానాలు బీఆర్‌ఎస్ అడిగే పరిస్థితి లేకపోవడంతో కరీంనగర్ స్థానంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ మళ్లీ పోటీ చేసే అవకాశం ఉంటుంది. ఆయనకు రాజకీయంగా ఎలాంటి ప్రమాదం లేదని అనుకుంటున్నారు. ఈస్థానం నుంచి ఇతరులు టికెట్ ఆశించినా జాతీయ కార్యదర్శిగా ఆయన సీటు పదిలమేనని తెలుస్తున్నది.

● పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో..

పెద్దపల్లి లోక్‌సభ స్థానంలో మాత్రం పరిస్థితులు తారుమారయ్యే అవకాశాలున్నాయి. ఈ స్థానాన్ని బీఆర్‌ఎస్ కోరుకుంటుందని అంటున్నారు. ఇక్కడ నుంచి గతంలో బాల్క సుమన్ పోటీచేసినా ప్రస్తుతం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అవకాశం కల్పిస్తారని చెబుతున్నారు. కొప్పుల ఈశ్వర్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఇప్పటికే ఖరారు చేశారని బీజేపీతో పొత్తు ఉన్నా, లేకున్నా ఆయనే పోటీలో ఉంటారని పార్టీవర్గాల సమాచారం. బీజేపీ నుంచి గతంలో పోటీచేసిన ఎస్ కుమార్ మళ్లీ ఇక్కడి నుంచి టికెట్ ఆశిస్తున్నారు. పొత్తులో ఈ స్థానం బీఆర్‌ఎస్ కోరుకునే అవకాశాలున్నందున ఆయనకు నిరాశ తప్పదని భావిస్తున్నారు.

● ఎవరి ఆశలు నెరవేరేనో..

బీజేపీ నుంచి పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న వారిలో జిల్లాకు చెందిన మరో ముగ్గురు నేతలు కూడా ఉన్నారు. బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని మురళీధర్‌రావు, కిసాన్‌మోర్చా జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు టికెట్ ఆశిస్తున్నవారిలో ఉన్నారు. ఈటల, మురళీధర్‌రావు ఇద్దరూ మల్కాజ్‌గిరి స్థానాన్ని కోరుకుంటుండగా సుగుణాకర్‌రావు కరీంనగర్ స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. కరీంనగర్ స్థానంలో బండి సంజయ్‌కుమార్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీవర్గాల సమాచారం. బీఆర్‌ఎస్, బీజేపీల మధ్య పొత్తు కుదిరితే మల్కాజ్‌గిరి స్థానాన్ని బీఆర్‌ఎస్సే కోరుకుంటుందని అప్పుడు ఈటల, మురళీధర్‌రావు ఇద్దరి ఆశలు నెరవేరక పోవచ్చని అనుకుంటున్నారు. పొత్తులేని పక్షంలో ఈ స్థానంలో మురళీధర్‌రావుకు, మెదక్ స్థానంలో ఈటల రాజేందర్‌కు పార్టీ అవకాశం కల్పించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పొత్తు కుదిరితే మెదక్ స్థానాన్ని కూడా బీఆర్‌ఎస్సే కోరుకుంటుందని అప్పుడు ఈటల ఆశలు గల్లంతుకాక తప్పదని భావిస్తున్నారు. జిల్లా నుంచి బీజేపీ టికెట్ ఆశిస్తున్న బండి సంజయ్‌కుమార్, ఈటల రాజేందర్, మురళీధర్‌రావు, సుగుణాకర్‌రావు, ఎస్ కుమార్‌లో ఎవరి ఆశలనెరవేరనున్నాయో, ఎవరు నిరాశపడనున్నారో పొత్తుల చర్చల తర్వాతే తేలే అవకాశమున్నది.

గోవిందా.. గోవిందా..

- కన్నుల పండువలా సింహ, హనుమత్ వాహన సేవలు
- నేత్రపర్వంగా సహస్ర దీపాలంకరణ సేవ



సహస్ర దీపాలంకరణ సేవలో మహిళలు

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 19: జిల్లా కేంద్రంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి మంత్రి పొన్నం ఆలయంలోనే నిద్రించి, సోమవారం ఉదయం జరిగిన సుప్రభాత సేవ, అన్నకూటోత్సవంలో కటుంబసభ్యులతో కలసి పాల్గొన్నారు. అనంతరం యాగశాలలో సుదర్శన హోమంలో మంత్రి సతీమణి, కటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఉదయం శ్రీవారు సింహ వాహనంపై, సాయంత్రం హనుమత్ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగారు. రాత్రి ఉత్సవ మూర్తుల ముందు సహస్ర దీపాలంకరణ సేవ నేత్రపర్వంగా కొనసాగింది. కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో వుడుతల వెంకన్న, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ పురుమల్ల శ్రీనివాస్, నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కటకం వెంకటరమణ, నార్ల కార్తిక్ పాల్గొన్నారు.

● నేటి కార్యక్రమాలు

మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మహా పూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి శ్రీపుష్పయాగం, ద్వాదశారాధన, సప్తావరణాలు, ధ్వజావరోహణ, ఏకాంతసేవ, పండిత సన్మానం ఉంటుంది.

● కరీంనగర్ మార్కెట్‌రోడ్ శ్రీవేంకటేశ్వరస్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సల్వాజీ ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సాంస్కృతిక వేదికపై సినీ నేపథ్య గాయకులు సునీత, కారుణ్య ఆల పించిన అన్నమాచార్య సంకీర్తన లు, భక్తి గీతాలు శ్రోతలను అలరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ యేటా కరీంనగర్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాటలు పాడడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం సురభి కళాకారులు వేంకటేశ్వరావిర్భావం నాటకాన్ని ప్రదర్శించారు.



కీర్తనలు ఆలపిస్తున్న సునీత, కారుణ్య

జిల్లా వ్యవసాయ అధికారిగా బి శ్రీనివాస్



జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న బి.శ్రీనివాస్

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19: జిల్లా వ్యవసాయ అధికారిగా బి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్‌లో వ్యవసాయ సహాయ సంచాలకుడిగా పని చేస్తున్న శ్రీనివాస్‌కు జిల్లా వ్యవసాయ అధికారిగా పోస్టింగ్ ఇచ్చారు. సోమవారం ఆయన ఏడీఏ శిక్షణ కేంద్రం, ఆత్మా పీడీ, జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి ప్రియదర్శిని నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఏడీఏ అంజని, సాంకేతిక వ్యవసాయ అధికారులు ఎం కృష్ణ, రమ్యశ్రీ పాల్గొన్నారు.

సమ్మక్క సారక్క జాతర పోయొద్దామా..



- రేపటి నుంచి ప్రారంభం
- జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల గద్దెల ఏర్పాట్లు

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 19: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర రెండేళ్లకోసారి మహా వైభవోపేతంగా జరుగుతుంది. వరంగల్ నుంచి 110 కిలో మీటర్ల దూరంలో ములుగు మండలం, అటవీ ప్రాంతం మేడారంలో దట్టమైన అడవులు, కొండాకోనల మధ్య ఈ జాతర జరుగుతుంది.

● జాతర విశేషాలు...

జాతర తొలి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను, రెండో రోజున చిలుకల గుట్టలో భరిణ రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్టిస్తారు. గద్దెలపై ప్రతిష్టించేప్పుడు భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడో రోజున అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువుతీరుతారు. నాలుగో రోజు సాయంత్రం ఇద్దరు దేవతలు వనప్రవేశ చేస్తారు. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం(బెల్లం) నైవేద్యంగా సమర్పించుకుంటారు. గిరిజనులు, కులమతాలకతీతంగా ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 50కి పైగా, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 32 చోట్ల జాతర కొనసాగనుంది. ఆయా జాతరల నిర్వాహకులు, అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేయగా జాతర రోజుల్లో జనం తాకిడి దృష్ట్యా మేడారంతో పాటు వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న జాతరల్లో నెల రోజుల ముందు నుంచే జనం మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆయా శాఖల అధికారులు ఇప్పటికే జాతర ప్రాంగణాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.

● జాగ్రత్తలు పాటించండి..

సామూహికంగా జరిగే ఈ జాతర సందర్భంగా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యక్తిగత జాగ్రత్తలు, పరిశుభ్రత తప్పకుండా పాటించకపోతే అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని అంటున్నారు. అత్యవసర మందులు వెంట ఉంచకోవాలని, వైద్య ఆరోగ్య శాఖ సేవలు వినియోగించుకోవాలని కోరుతున్నారు.

● అమ్మవార్ల రాక.. మొక్కుల కోసం ఎదురు చూపులు..

అమ్మవార్ల రాక, మొక్కుల కోసం భక్తులు ఎదురు చూస్తున్నారు. బుధవారం సాయంత్రం సారలమ్మ గద్దెకు రానుండగా గురువారం సాయంత్రం సమ్మక్క గద్దెకు వస్తుంది. శుక్రవారం మొక్కుల చెల్లింపులు, శనివారం అమ్మవార్ల వనప్రవేశం జరగనుంది.

ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

కరీంనగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మరోసారి ఓటరు జాబితాను సరిచూసుకోవాలని, ఎలాంటి తప్పులు జరుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్లతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు జాబితా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ స్టేషన్లలో వసతులకల్పనపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్డీవో మహేశ్వర్, డీపీవో రాములు, డీఆర్డీవో శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్సుల కోసం తిప్పలు





మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు వేయడంతో రెగ్యులర్ సర్వీసులు తగ్గాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులు రద్దీ కనిపించింది. బస్సులు రావడం ఆలస్యం.. నిమిషాల్లో నిండిపోయాయి. కొందరు సీట్ల కోసం కిటికీల్లోంచి బస్సుల్లోకి వెళ్లి ఇబ్బందులు పడ్డారు.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, కరీంనగర్



సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
11.00,2.30,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15	11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
10.00,12.30,3.15,5.50,8.30,11.00	10.50,1.50,4.50,7.50,10.50	11.00,2.00,5.00,8.00,11.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
10.25,10.45,1.20,4.15,7.15,10.20	10.30,1.30,7.30,10.30	11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.40,1.40,4.40,7.40,10.40	11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
10.05,2.05,5.05,8.05,11.00	10.00,1.10,7.35,10.45	10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
10.20,1.20,7.50,10.50	10.00,1.10,7.35,10.45	10.50,1.50,7.50,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
10.40,1.40,4.40,7.40,10.40	10.00,1.10,4.20,7.30,10.40	10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
10.30,1.30,5.25,7.50,10.50	10.30,1.40,8.00,11.10	10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
10.10,1.10,4.10,7.10,10.10	10.00,1.10,4.20,7.30,10.40	9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
10.20,1.20,4.20,7.20,10.20	10.40,1.25,4.25,7.20,10.15	11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
11.00,2.00,5.00,8.00,11.00	10.45,1.40,4.35,7.30,10.25	9.30,10.30,12.30,1.30,3.30,
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	1.30,6.30,7.30,9.30,10.30
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
10.30,1.30,7.30,10.30	10.50,1.45,4.40,7.35,10.30	10.45,1.40,4.35,7.30,10.25

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
11.15,2.30,6.15,9.30	11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15
ముక్తా 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
11.30,2.30,6.00,9.15	11.00,2.30,6.00,9.30	11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.45,2.45,6.45,9.45	11.00,2.15,6.00,9.15	11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.30,2.45,6.30,9.45	11.15,2.30,6.15,9.30	11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00	11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00
తాక్ట్సారి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	వైజయంతి 70 ఎ/సి - నాచారం	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00	11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్	ముకుంద్ 70 - మేడ్చల్
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	BR హైటెక్ - మాదాపూర్	
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC కృష్ణ కమల - హనుమకొండ
SVC దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
SVC శ్రీ తిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - హుస్నాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
SVC విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
PVR వేజమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట్
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - జడ్చర్ల
SVC వెంకటేశ్వర - ఆమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వనయాంబ - ముక్తల్
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
పల్లవి సినీప్లెక్స్ - మిర్యాలగూడ
సత్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లేశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా

శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మైహోమ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
SVC శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల


రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
సురేష్ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్నగి
కూడలి చంద్రశేఖర - సింధనూర్
అఖిల 70ఎంఎం - మాన్వి
లక్ష్మీ వెంకటేశ్వర - దేవదుర్గ క్యాంప్

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX జీవీకే ఎమ్ - మదీనగూడ
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కై మాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
PVR ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	స్కై మాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	స్కై మాల్ - సనత్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
PVR ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి

తాక్ట్సారి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	స్కై మాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | మహాలక్ష్మి 70 ఎంఎం -కొత్తపేట | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	స్కై మాల్ - సనత్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	టివోలి - సికింద్రాబాద్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI VIJAYA FILMS


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కై మాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
PVR ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి. ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జీవీకే ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కై మాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
PVR ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

జయశంకర్ వర్సిటీ వీసీ పదవికి గట్టి పోటీ!


» 28 మంది దరఖాస్తు.. వడపోత తర్వాత ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ పదవికి గట్టి పోటీ నెలకొంది. ఏకంగా 28 మంది దరఖాస్తు చేసినట్లు సమాచారం. వీసీ పోస్టు కోసం ఈ నెల రెండో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా దరఖాస్తులకు సోమవారంతో గడువు ముగిసింది. 28 మంది దరఖాస్తు చేసినా... ప్రధాన పోటీ నలుగురైదుగురి మధ్యే ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వర్సిటీలో పరిశోధన విభాగం డైరెక్టర్(డీఆర్)గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన ఆర్. జగదీశ్వర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జగదీశ్వర్‌ది కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండలం. ఐదేళ్లు డీఆర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో వీసీ రేసులో ముందు వరుసలో ఉన్నారు. సీనియర్ ప్రొఫెసర్ ఎం.గోవర్ధన్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు నేతృత్వంలోని స్ర్కీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించి.. ముగ్గురి పేర్లతో షార్ట్‌లిస్టు తయారుచేసి సీఎంకు పంపించనుంది. చివరిగా వీసీ నియామకాన్ని గవర్నర్ ఫైనల్ చేస్తారు. మొత్తం మీద వర్సిటీ వీసీ నియామకం పారదర్శకంగా నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ట్రైకార్ సబ్సిడీ స్వాహా!

(మొదటిపేజీ తరువాయి)

సుమారు రూ.130 కోట్ల నిధులు కేటాయించగా.. అందులో రూ.40 కోట్లకు పైగా సబ్సిడీ నిధులు స్వాహా అయినట్లు సమాచారం. ఈ పథకం కింద.. గిరిజన సహకార ఆర్థిక సంస్థ(ట్రైకార్) ద్వారా ఒక్కొక్క యూనిట్‌కు రూ.10 లక్షల నుంచి రూ.40లక్షల దాకా ఇస్తారు. యూనిట్ ఏర్పాటుకు అయ్యే మొత్తంలో 10 శాతాన్ని.. లబ్ధిదారులు తమ వాటా ధనంగా తొలుత ఏదైనా జాతీయ బ్యాంకులో జమచేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన 30 శాతాన్ని బ్యాంకులు రుణం రూపంలో ఇస్తాయి. రుణానికి అర్హులైన వ్యక్తులు లేదా జేఎల్ గ్రూపులు సమీప జాతీయ బ్యాంకులో ఖాతా తెరిచి, తమ వాటా 10 శాతం అందులో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత రెండుమూడు దశల్లో బ్యాంకు.. సదరు యూనిట్‌కు సామగ్రి అందించే సంస్థల పేరు మీద మాత్రమే చెక్కులు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ రాయితీ 60 శాతం. ఇదీ పథకం స్వరూపం. దీని కింద.. తెలంగాణలోని ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటీడీఏల ద్వారా 2020-22లో సుమారు రూ.130కోట్లకు పైగా రుణాలు మంజూరు కాగా.. రూ.62 కోట్ల సబ్సిడీ నిధులు విడుదల చేసినట్లు సమాచారం.



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశాల జేఎల్ గ్రూపు చెక్‌పై ఏటురునాగారం ఐటీడీఏ పీవో సంతకం

పక్కదారి ఇలా..

నిబంధనల ప్రకారం.. బ్యాంకులు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఐటీడీఏ పీవోల ప్రత్యేక ఖాతాలకు సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తాయి. ఐటీడీఏ పీవోలు.. ఎంపికైన లబ్ధిదారుల ఖాతాకు సబ్సిడీని జమ చేయాలి. కానీ, బ్యాంకు ఇచ్చే 30శాతం రుణంతో సంబంధం లేకుండా కేవలం సబ్సిడీ డబ్బులతో యూనిట్లకు కావాల్సిన సామగ్రిని లబ్ధిదారులకు ఐటీడీఏ అధికారులే అంటగడుతున్నారు. చాలా చోట్ల పాత సామగ్రిని ఇచ్చి, లబ్ధిదారులతో సంతకాలు చేయించుకుని వెళ్తున్నారు. సరైన సామగ్రి లేక తర్వాత ఆ యూనిట్లు మూలనపడుతున్నాయి. ఉదాహరణకు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని కొత్తగూడలో శ్రీముసలమ్మ ట్రైబల్ జేఎల్ గ్రూపునకు దాల్ మిల్ యూనిట్ కోసం రూ.40లక్షలు మంజూరయ్యాయి. స్థానిక ఇండియన్ బ్యాంకులో ఖాతా తెరిచి తమ వాటాధనం 10 శాతం (రూ.4 లక్షలు) జమ చేశారు. నిబంధనల ప్రకారం దాల్ మిల్ యంత్రాల కొనుగోలు డబ్బులను బ్యాంకు ద్వారా చెల్లించాలి. కానీ, ఆ యంత్రాలను ఓ మధ్యవర్తి ద్వారా ఐటీడీఏ అధికారులే కొనుగోలు చేసి తూతూమంత్రంగా మిల్లును ఏర్పాటు చేశారు. సుమారు రూ.8 లక్షల వరకూ ఖర్చు చేసినట్లు లెక్కలు చూపారు. ట్రయల్ రన్ పేరుతో ఆ యూనిట్‌ను మూడు రోజులు నడిపించిన సభ్యులు.. ముడి సరుకులు లేకపోవటంతో పాటు ఇంకా రావాల్సిన ఇతర యంత్రాలు లేక మిల్లును మూసేశారు. నాలుగేళ్లుగా ఆ దాల్ మిల్ నడవటం లేదు. మిగతా సబ్సిడీ సొమ్ము ఏమైందో ఎవరికీ తెలియదు. కాగా, గ్రూపు వాటాధనంగా బ్యాంకులో ఉన్న రూ.4 లక్షల్లో రూ.2.50 లక్షలు యూనిట్ కోసం ఇచ్చిన బంగ్లా మరమ్మతుల కోసమని కాంట్రాక్టర్ రంజిత్‌కు ఐటీడీఏ ఏపీవో ఆదేశాలతో ఇచ్చినట్లు గ్రూపు సభ్యులు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఇప్పటి వరకు ఆ డబ్బులు తిరిగివ్వలేదు. అలాగే.. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని పాల్వంచ మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన గిరిజనులకు శ్రీరాయకపోడు ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఎంఎస్ఎంఈ గ్రూపునకు కళాకృతుల తయారీ కోసం రూ.32.15 లక్షల రుణం మంజూరైంది. ఈ గ్రూపునకు సంబంధించిన 10శాతం వాటా ధనాన్ని (రూ.3.22 లక్షలు) బ్యాంకులో కాకుండా.. ఫోన్‌పే ద్వారా ఒక అధికారి తన వ్యక్తిగత ఖాతాలో జమ చేయించుకున్నారు. భద్రాచలంలోని పాత ఎన్ఆర్‌సీ భవనంలో యూనిట్ ప్రారంభానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం ఐటీడీఏ అధికారులు ఈ యూనిట్ ఖాతాలో రెండు విడతల్లో రూ.5.50లక్షలు జమ చేశారు. అందులో నుంచి భవన మరమ్మతులు, సున్నం కోసమని రూ.4.50లక్షలు వాడేసుకున్నారు. ఆ కాంట్రాక్టును కూడా.. సదరు అధికారి తన దగ్గరి బంధువుకే సమర్పించేసుకున్నారు. రూ.1.50లక్షలతో కొంత సామగ్రి తీసుకొచ్చి ఆ భవనంలో ఉంచారు. ఈ యూనిట్‌కు రావాల్సిన సబ్సిడీ రూ.19.29 లక్షలు. అయితే కేవలం రూ.6 లక్షలే లెక్క చూపిస్తున్నారు. మిగతా రూ.13.29లక్షల సబ్సిడీ ఎవరి ఖాతాలోకి వెళ్లిందనేది చర్చనీయాంశంగా మారింది. బ్యాంకుతో సంబంధం లేకుండా సబ్సిడీ నిధులను వాడటం నిబంధనలకు విరుద్ధం. శాఖ అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం వెలుగులోకి వచ్చినా పై అధికారుల దృష్టికి వెళ్లకుండా ఐటీడీఏ స్థాయిలోనే 'మేనేజ్' చేశారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో ఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ కళాకృతుల తయారీ కేంద్రం కళతప్పింది.



మూడో ఉదాహరణ..

మహబూబాబాద్ జిల్లా గార్లలో శ్రీసారలమ్మ జేఎల్ గ్రూపునకు సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రానికి రూ.25లక్షల రుణం మంజూరైంది. గార్లలోని ఎస్‌బీఐలో ఖాతా తెరిచి తమ వాటాధనం రూ.2.50 లక్షలు జమచేశారు. ఇక్కడ బ్యాంకు లోన్ రూ.7.50 లక్షలతో సంబంధం లేకుండానే డీఆర్‌డీఏలో పని చేసే ఓ అధికారి ఐటీడీఏ అధికారులతో కలిసి యూనిట్ ప్రారంభిస్తున్నామని చెప్పి, రూ.5లక్షల సబ్సిడీని బ్యాంకు ఖాతాలో జమ చేయించారు. ఇందులో నుంచి రూ.3లక్షలు పి.శ్రీనివాస్ అనే వ్యక్తి ఖాతాకు బదిలీ అయ్యాయి. మిగతా రూ.2లక్షలు జేఎల్ గ్రూపు డ్రా చేసుకున్నట్టుగా బ్యాంకు రికార్డులున్నాయి. ఈ పథకం కింద ఖాతా తెరిచిన తరువాత యూనిట్‌కు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసిన కంపెనీకే పేమెంట్లు చేయాలి. వ్యక్తిగతంగా వాడుకోవడానికి వీలులేదు. అయితే పి.శ్రీనివాస్ ఎవరు.. ఆయనకు ఎందుకు జమ చేశారనేది చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసమని రూ.3.80లక్షలు ఎన్‌పీడీసీఎల్‌కు డీడీ రూపంలో చెల్లించారు. బ్రిక్స్ యూనిట్ కోసం ప్రత్యేకంగా ఇంత పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఎందుకనేది సమాధానం లేని ప్రశ్న. బయ్యారంలో కూడా సిమెంట్ ఇటుకల యూనిట్‌లో ఇలాంటి పరిస్థితే నెలకొంది. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో అశ్వారావుపేట, దమ్మపేటలో కొండరెడ్లకు మంజూరైన యూనిట్లు, భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లోని కోయలకు మంజూరైన యూనిట్లలో సబ్సిడీ వారికి తెలియకుండా గిరిజన సంక్షేమశాఖ అధికారులు స్వాహా చేసినట్టు సమాచారం. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశల, లింగాల, ములుగు మండలం జంగాలపల్లి, కొత్తగూడ మండలం దొరవారి వేంపల్లి, పొగులపల్లి గ్రామాల్లోని జేఎల్ గ్రూపులకు మంజూరైన నిధులూ దారి తప్పినట్టు తెలుస్తోంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా మూడేళ్లలో రూ.40కోట్లకు పైగా సబ్సిడీ నిధులు ఐటీడీఏ, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పక్కదారి పట్టించారని సమాచారం.

పీవోలకు చెక్ పవర్!

ప్రభుత్వ పథకాల కోసం ఏర్పాటు చేసుకునే లబ్ధిదారుల గ్రూపులో అధ్యక్ష, కార్యదర్శులకు చెక్‌పవర్ ఉంటుంది. ఆ ఇద్దరి పేరిటే బ్యాంకులో ఖాతా తెరుస్తారు. అయితే ఈ పథకంలో మాత్రం ఐటీడీఏ పీవోలు కూడా తమ పవర్ చూపిస్తున్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ పీవో.. లబ్ధిదారులతో పాటు తనకు కూడా చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు రాయడమే కాకుండా, చెక్కులపై సంతకాలు చేసేస్తున్నారు. దీంతో ఇతర ఐటీడీఏ పీవోలకు కూడా ఆశ పుట్టి జేఎల్ గ్రూపుల్లో తమకు కూడా జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు వ్రాసి సాధించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రూ.2.50లక్షలు తీసుకున్నరు



మేం పెట్టిన దాల్ మిల్ నాలుగేళ్లుగా మూత పడింది. బ్యాంకు నుంచి లోన్ ఇవ్వలేదు. సబ్సిడీ కూడా రాలేదు. మిషన్లు ఐటీడీఏ వాళ్లే ఇచ్చిండ్లు. మూడు రోజులు ట్రయల్ నడిపినం. ముడిసరుకు లేకపోవటంతో బంద్ జేసినం. మా వాటా కింద బ్యాంకుల జమ చేసిన రూ.5 లక్షల నుంచి కాంట్రాక్టర్ రంజిత్‌కు రూ.2.50 లక్షలు ఇచ్చినం. ఐటీడీఏ ఏపీవోతోపాటు మరో ఇద్దరు అధికారులు కాంట్రాక్టర్‌కు ఆ పైసలు ఇవ్వాలని చెప్పారు. మిల్ నడిపే రూమ్‌ను ఏదో రిపేర్ చేస్తామని తీసుకున్నారు. మళ్లీ ఇస్తామని చెప్పి నాలుగేళ్లవుతున్నా మా డబ్బులు ఇవ్వలేదు. సబ్సిడీ రావటం లేదు. దాల్ మిల్ నడవటం లేదు. మేం అన్ని రకాలుగా నష్టపోయాం.

\- భూపతి శ్యామల, కొత్తగూడ, జేఎల్ గ్రూపు అధ్యక్షురాలు

చక్రం తిప్పింది ఆయనే!

గిరిజన సంక్షేమశాఖ ప్రధాన కార్యాలయంలోని ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే ఈ మొత్తం దందాలో కీలక పాత్ర పోషించారని సమాచారం. ఆ 'లక్ష్మీ'పుత్రుడు తనకు తానే రాష్ట్రంలో ఈ మిషన్ మేనేజర్‌గా చెప్పుకొంటూ సబ్సిడీ నిధులను అవినీతి అధికారులకు 'ప్రసాదం'లా పంచారనే చర్చ గిరిజన శాఖలో జరుగుతోంది. శాఖలోని ప్రధాన అధికారుల నుంచి ఐటీడీఏలోని కింది స్థాయి అధికారి వరకూ అందరినీ ఆయన వాటాలతో మేనేజ్ చేస్తున్నట్టు సమాచారం. గత ప్రభుత్వ హయంలో గిరిజనశాఖ మంత్రి సమీప బంధువు కూడా ఒకరు ఈ సబ్సిడీ స్వాహాపర్వంలో కీలకంగా ఉన్నట్లుగా సమాచారం. ఈ అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ జరిపించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ
హరికృష్ణ సస్పెన్షన్ ఉత్తర్వులు కొట్టివేత

» సస్పెన్షన్‌పై హైకోర్టుకు వెళ్లిన మాజీ ఓఎస్డీ

» కాంపిటెంట్ అథారిటీ జారీ చేయలేదంటూ సస్పెన్షన్ ఉత్తర్వుల కొట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): సస్పెన్షన్‌కు గురైన హకీంపేట స్పోర్ట్స్ పాఠశాల మాజీ ఓఎస్డీ టి.హరికృష్ణకు హైకోర్టులో ఊరట లభించింది. కాంపిటెంట్ అథారిటీ మాత్రమే జారీ చేయాలంటూ ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులను ధర్మాసనం కొట్టివేసింది. హరికృష్ణపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను విధుల్లోంచి తొలగిస్తూ అప్పటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వీసీ అండ్ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ఫిర్యాదు, విచారణ లేకుండా సస్పెండ్ చేయడం చెల్లదని, ఆధారాలు లేకపోయినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని యువజన వ్యవహారాలు, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారని, ఈ ఉత్తర్వులు చెల్లవని హరికృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ పశు సంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులయ్యారని, 2020లో హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలకు ఓఎస్డీగా డిప్యూటేషన్‌పై వెళ్లారని ఆయన తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు, కారణాలు లేకుండా, అధికార పరిధికి విరుద్ధంగా కేవలం ఆరోపణలు వచ్చాయని పేర్కొంటూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పిటిషనర్ డిప్యూటేషన్‌పై క్రీడా శాఖకు వెళ్లారని, సరైన కారణాలు, విషయ తీవ్రత ఉన్నా కాంపిటెంట్ అథారిటీ మాత్రమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయగలరని వ్యాఖ్యానించింది. ఈ కేసులో పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి అపాయింటింగ్ అథారిటీ అని.. ఇప్పటి వరకు ఎలాంటి చార్జి మెమో జారీ చేయలేదని గుర్తు చేసింది. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఉన్నందున సదరు సస్పెన్షన్ ఉత్తర్వులను కొట్టి వేస్తున్నట్లు తుది తీర్పు జారీ చేసింది.

కుట్ర చేసి, ఇరికించి సస్పెండ్ చేశారు

» కవిత, శ్రీనివాస్ గౌడ్ స్వార్థానికి నన్ను బలి చేశారు

» మాజీ సీఎం పేషీలోని భూపాల్‌రెడ్డికి మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదని నాపై కుట్ర

» హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలోని పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గలేదన్న కారణంగానే తనను కుట్రపూరితంగా ఇరికించి.. సస్పెండ్ చేశారని హకీంపేట క్రీడా పాఠశాల మాజీ ఓఎస్డీ హరికృష్ణ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణల్లో నిజానిజాలను తెలుసుకోకుండా అహంకారంతో ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారని, పైవారి మన్ననల కోసం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తనను బలి చేశారని ఆరోపించారు. గత ఏడాది హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన ఒక ఘటనకు సంబంధించి తనపై నమోదైన కేసు విషయంలో ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని పేర్కొంటూ సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. సీట్ల కేటాయింపు విషయంలో గతంలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌గా ఉన్న ఆంజనేయగౌడ్, ఆయన పీఏ (రిటైర్డ్) నర్సయ్య, శాట్స్ మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తనను ఒత్తిడికి గురి చేశారని, అప్పటి సీఎం కేసీఆర్ పేషీలోని భూపాల్‌రెడ్డికి రోజూ మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదన్న కారణంగా అందరూ కలిసి తనను బలి పశువును చేశారని తెలిపారు. తనను సస్పెండ్ చేసిన రోజే ఆ స్థానంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన ఒక కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించారని, నిజానికి అది రాష్ట్రస్థాయి పోస్టు అని, దానిలో కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించకూడదన్న నిబంధనలు ఉన్నాయని వివరించారు. అయినా వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. విచారణ సమయంలో అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ, శాట్స్ మేనేజర్‌లకు అడ్మినిస్ట్రేటివ్ స్వేచ్ఛను ఇచ్చి ఉంటే వారు సమగ్రమైన విచారణ జరిపే వారని, తద్వారా తనకు న్యాయం జరిగేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పైవాళ్లు ఏది చెబితే దానినే వేదం అన్నట్టుగా వ్యవహరించేవారని ఆరోపించారు. తనపై ఆరోపణ వచ్చిన రోజు ఉదయం 9 గంటలకే ప్రెస్‌మీట్ పెట్టి మరీ తనను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎవరిపైన అయినా ఫిర్యాదు కానీ అనుమానం కానీ వస్తే ముందు చర్యలు తీసుకుని, ఆ తరువాత విచారణ చేస్తామని గత ప్రభుత్వం చెప్పిందని, అదే సరైన విధానమైతే.. ఇప్పుడు ఎవరైనా తప్పులు చేసినట్టు ప్రభుత్వం దృష్టికి వస్తే ముందుగా చర్యలు తీసుకుని, ఆ తర్వాత విచారణ చేయించాలని సీఎం రేవంత్‌ను కోరారు. తన కుటుంబ గౌరవ మర్యాదలను నాశనం చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కాళేశ్వరం ఒప్పందాలు బయటపెట్టాలన్న పిటిషనర్‌కు హైకోర్టు అక్షింతలు

» చట్టం, ప్రజా ప్రయోజన వ్యాజ్యం రూల్స్ చదువుకొని రావాలని చురకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఎన్ని ఒప్పందాలు జరిగాయో వాటన్నిటినీ బయటపెట్టడంతోపాటు పూర్తి వివరాలను కోర్టు ఎదుట ఉంచాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన పిటిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు మీకు పిల్ రూల్స్ తెలుసా!? అని మండిపడింది. గత ఏడాది నవంబర్ 16న సికింద్రాబాద్‌కు చెందిన మధుగంటి విశ్వనాథ్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నందిత గుహ వాదనలు వినిపించడానికి సిద్ధమవగా ధర్మాసనం జోక్యం చేసుకుంది. "పిటిషనర్‌ను సీనియర్ న్యాయవాది అని పేర్కొన్నారు. హైకోర్టు గుర్తించకుండా సీనియర్ న్యాయవాది అని ఎలా సంబోధిస్తారు? చట్టం, ప్రొసీజర్ తెలియకుండానే ఇక్కడికి వచ్చారా? ఇలాంటి పిటిషన్లు ఎందుకు వేస్తారో తెలుసు. ఆ తర్వాత ఎక్కడెక్కడ చర్చలు జరుపుతారో తెలుసు. హైకోర్టు లైబ్రరీలో కూర్చొని పిల్ రూల్స్, చట్టం చదువుకోండి. ఆ తర్వాత ఈ అంశాలపై పిల్ వేయవచ్చా? లేదా? అనేది మీకే అర్థమవుతుంది. పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు" అంటూ తలంటింది. పిటిషన్లో మార్పులు చేసి రావాలంటూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

గ్రామసభ కోరం రూల్స్ సవరణపై పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామసభ నిర్వహణకు ఉండాల్సిన 'కోరం' నిబంధనలు సవరిస్తూ జారీ చేసిన జీవో 54 చెల్లదని పేర్కొంటూ ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. లంబాడా హక్కుల పోరాట సమితి నాయకుడు దేవానాయక్ దీనిని దాఖలు చేశారు. గ్రామసభ నిర్వహణకు మూడో వంతు హాజరైతేనే కోరం ఉన్నట్లని, అందులో సగం ఎస్టీలు ఉండాలనే నిబంధనలను సవరించారని, ఇది పెసా చట్టంతోపాటు గిరిజన ప్రాంతాల్లోని ప్రజల హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ.. బీజేపీతో పొత్తు పెట్టుకోదు: బాల్క సుమన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అని, తమ పార్టీ అధినేత కేసీఆర్ సెక్యులర్ నాయకుడని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. తమ పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని తాము ఎక్కడా చెప్పలేదని, ఎవరినీ అడగలేదన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఇతర నాయకులు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదనడం తగదని చెప్పారు. ఈ విషయంలో బీజేపీ నాయకులు మీడియాకు లీక్ లిస్తున్నారని, పత్రికల్లో రాయిస్తున్నారని అన్నారు. 15 రోజుల్లో నలుగురు గురుకుల విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని, దీన్ని పట్టించుకోకుండా రాష్ట్రంలో సమస్యలే లేనట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని, కాంగ్రెస్ హైకమాండ్‌కు డబ్బు సంచులు మోస్తున్నారని ఆరోపించారు.

వైటీపీపీ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నేడు

నల్లగొండ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో తెలంగాణ సర్కారు నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీపీ) వద్ద మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఇందులో ప్రజల నుంచి సానుకూలత వస్తేనే ప్లాంట్‌కు కేంద్ర పర్యావరణ శాఖ అన్ని అనుమతులు జారీ చేస్తుందని, అప్పుడే ప్లాంట్ నుంచి అధికారికంగా విద్యుదుత్పత్తికి మార్గం సుగమమవుతుందని జెన్‌కో అధికారులు తెలిపారు. ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఇళ్లు కోల్పోయిన గిరిజనులకు వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొంతమందికి పరిహారాలు అందలేదని, వాటన్నింటినిపై తేల్చాలని నిలదీసేందుకు భూ నిర్వాసితులు సిద్ధమవుతున్నారు.

825 శాతం పెరిగిన ఆక్సిజన్ బెడ్స్

» దేశవ్యాప్తంగా సర్కారు ఆస్పత్రుల్లో ప్రస్తుతం 5.15 లక్షల బెడ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ బెడ్ల సంఖ్య 825 శాతం పెరిగినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,15,345 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ పడకల వివరాలను కేంద్రం తాజాగా విడుదల చేసింది. ఈ పడకలన్నీ ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 2020 ఏప్రిల్ నాటికి మన దేశంలో కేవలం 62,458 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం దేశంలో అత్యధికంగా 1,32,314 ఆక్సిజన్ బెడ్స్ మహారాష్ట్రలో ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఆ రాష్ట్రంలో 11,254 ఆక్సిజన్ బెడ్స్ ఉండేవి. 61,074 ఆక్సిజన్ బెడ్స్‌తో తమిళనాడు రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్(42,221), గుజరాత్(40,708), పశ్చిమబెంగాల్(28,267), కర్ణాటక(27,707) రాజస్థాన్(20,116) నిలిచాయి. తెలంగాణలో 2020ఏప్రిల్ నాటికి సర్కారీ దవాఖానాల్లో 181 ఆక్సిజన్ పడకలుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 13,664కు పెరిగినట్లు కేంద్రం పేర్కొంది. కాగా, దేశవ్యాప్తంగా ఉన్న ఆక్సిజన్ పడకల్లో 25.86 శాతం దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో 1,33,289 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది.

టీఎస్ పీఈసెట్ షెడ్యూల్ విడుదల

టీఎస్-పీఈసెట్- 2024 షెడ్యూల్‌ను శాత వాహన విశ్వవిద్యాలయం కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ సోమవారం విడుదల చేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు గాను మార్చి 14 నుంచి మే 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆలస్యరుసుంతో మే 31 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

ఖమ్మంలో చట్టవిరుద్ధంగా పోలీసుల ప్రవర్తన

» సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి

ఖమ్మం, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా పోలీసులు గ్రామాల్లో చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలను భయోత్పాతానికి గురి చేస్తున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఆరోపించారు. తమ పార్టీ కార్యదర్శి అశోక్, కమిటీ సభ్యుడు గోపన్న, సభ్యులు ఎస్‌కే మదార్, కే సురేష్‌ను ఫిబ్రవరి 14న అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్రమంగా నిర్బంధించి ఫిబ్రవరి 16న మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని, వీరితోపాటు మరో 24 మందిపై సెక్షన్124-బి కింద కుట్ర కేసులు పెట్టారని విమర్శించారు. సీఎం జోక్యం చేసుకుని పోలీసు శాఖపై సమీక్ష చేయాలని కోరారు.

'పాలీ్ట్ర పరిశ్రమను దెబ్బ తీసేందుకే దుష్ప్రచారం'



మాట్లాడుతున్న నెక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి19: పౌల్ట్రీ పరిశ్రమను దెబ్బతీసేందుకే దుష్ప్రచారం చేస్తున్నారని నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంకటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు బర్డ్‌ఫ్లూ అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. స్పష్టమైన ఆధారాలు ఉంటేనే సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని, ఎలాంటి ఆదారాలు, ప్రభుత్వ పరమైన ప్రకటనలు లేకుండా కల్పిత కథనాలు ప్రసారం చేయడం తగదన్నారు. ఇప్పటికే పరిశ్రమ ఒడిదుడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోందని, కొందరు రైతులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని వాపోయారు. అసత్య ప్రచారం చేసే వారిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. సమావేశంలో సిహెచ్ భూంరెడ్డి, ఎన్.నర్సింహరెడ్డి, ఎం.వెంకటేశ్వర్ రెడ్డి, డి.జగన్నాథ్‌రెడ్డి, ఎండి ఖదీర్, పాదం రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి



నృత్యాలు చేస్తున్న శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 19: విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి అన్నారు. మంకమ్మతోట లోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలల స్వాగతోత్సవం సోమవారం రేకుర్తిలోని శుభం గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఎంతగానో అలరించాయి. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగాల కల్పనే తమ విద్యాసంస్థల ధ్యేయమన్నారు. ఈ వేడుకలో డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ డా.ఎల్ శ్రీనివాస్, స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

కరీంనగర్‌రూరల్, ఫిబ్రవరి 19: కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామంలో శాస్త్రవేత్తలు నేల ఆరోగ్యంపై రైతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ దత్తత గ్రామమైన నాగుల మల్యాలలో వరి, మొక్కజొన్న పొలాల్లో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడంతో పాటు, భూసార ఫలితాల పత్రాలను రైతులకు అందించారు. ఈసందర్భంగా కరీంనగర్ ఏడిఏ అంజనీ మాట్లాడుతూ నేల ఆరోగ్యం ప్రాముఖ్యత, భూసార పరీక్షల అవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి ఉషారాణి, డాక్టర్ పి మధూకర్‌రావు, ఏరువాక సమన్వయకర్త డాక్టర్ కె మదన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, కోరమండల్ లిమిటెడ్ సిబ్బందిరాజేష్, పృథ్వి, పంచాయతీ సెక్రటరీ సుస్మిత, వ్యవసాయ విస్తరణ అధికారి లలిత, బిటిఎం రమ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 19: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో సీబీఎస్‌ఈ పదో తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ రెండో తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని కొత్తపల్లి తహసీల్దార్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్షా కేంద్రం సమీపంలో నలుగురు అంతకంటే ఎక్కువమంది గుమిగూడి ఉండకూడదన్నారు. జిరాక్స్ సెంటర్స్ 200 మీటర్ల లోపల తెరవవద్దని తహసీల్దార్ ఆదేశించారు.

టీపీసీసీ ఓబీసీ సెల్ సమన్వయకర్తగా శ్రీనివాస్

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి19: టీపీసీసీ ఓబీసీ సెల్ సమన్వయకర్తగా కరీంనగర్‌కు చెందిన మద్దికుంట శ్రీనివాస్‌ను నియమిస్తూ ఏఐసీసీ ఓబీసీ సెల్ అజయ్‌సింగ్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ సికింద్రాబాద్ ఇంచార్జిగా ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తన నియామకానికి సహక రించిన మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతులు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళల ఆందోళన

చిగురుమామిడి,ఫిబ్రవరి 19: మండలంలోని సుందరగిరి గ్రామండలోని మూడో వార్డులో నాలుగు రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదని, అధికారులు సమస్య పరిష్కరిం చాలని మహిళలు ఖాళీ బిందెలతో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ఇప్పా నరేందర్‌ను వివరణ కోరగా మూడు రోజులుగా నీళ్లు రావడం లేదన్నాది అవాస్తవమని చెప్పారు. ఆదివారం రాత్రి సాంకేతిక కారణాల వల్ల సమస్యల వచ్చిందన్నారు. మంగళవారం గ్రామానికి సంబధిం త అధికారులు వస్తున్నారని, సమస్య పరిష్కరిస్తారని తెలిపారు.

పంటలకు నీరు అందేలా చూడాలి

- పురుగు మందు డబ్బాలతో రైతుల నిరసన

సైదాపూర్, ఫిబ్రవరి 19: బావులు, బోర్లలో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని, అధికారులు నీరు అందేలా చూడాలని పలువు రు రైతులు విజ్ఞప్తి చేశారు. సోమవారం జాగీర్‌పల్లి, గుజ్జులపల్లి రైతులు పురుగుల మందు డబ్బాలతో ఎండిన పొలంలో నిలబడి నిరసన తెలిపారు. దీనిపై డీఈఈ సదయ్యను ఫోన్‌లో వివరణ కోరగా రైతులు సంయమనం పాటించాలని, త్వరలోనే చివరి ఆయకట్టుకు నీళ్లు అందుతాయని వివరించారు. కార్యక్రమంలో రైతులు పేరం తిరుపతి, దుమ్మాల ఈరయ్య, మంతుర్తి అనీల్, గుంపుల మధూకర్, పేరం రవి, మెడవేని మధూకర్, రాజు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

గంగాధర, ఫిబ్రవరి 19: గంగాధర మండలంలోని 33 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోమవారం మండల కేంద్రంలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈసందర్భంగా డీఆర్‌డీవో పీడీ శ్రీధర్ మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామాల్లో 5.71కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆయా పంచాయతీ కార్యదర్శులు, టీఏ, జూనియర్ ఇంజనీర్, ఏపీవో, పంచాయతీల నుంచి దుర్వినియోగమైన నిధులు 3,66,842 రూపాయలను రికవరీకి డీఆర్‌డీవో పీడీ ఆదేశించారు. వెంకట య్యపల్లి మాజీ సర్పంచ్ మేఘరాజు తనకు రావాల్సిన బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని, పదవి కాలం పూర్తయినా రాక ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన పీడీ సర్పంచ్‌కు రావాల్సిన బిల్లులు ఎక్కడ పెండింగ్ ఉందో చూసి ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో సంధ్యారాణి, ఏపీడీ క్రిష్ణ, ఎంపీడీవో రాము, ఏపీవో లోకేశ్వరి, జేఈలు, టీఏలు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



జాతర రూట్ మ్యాప్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ

హుజూరాబాద్, ఫిబ్రవరి 19: సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాతర కమిటీ నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ అన్నారు. సోమవారం రంగనాయకుల గుట్ట వద్ద శ్రీసమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం జాతర రూట్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ బొల్లం రమేష్, ఎండోమెంట్ ఏసీబీ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో సుధాకర్, జాతర కమిటీ చైర్మన్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో నిర్వహించే శ్రీసమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను సోమవారం హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ పరిశీలించారు కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి'



హ్యాండ్‌బాల్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన ఉమ్మడి జిల్లా మహిళల జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి19: క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని ఢిల్లీ డిఫెన్స్ అకాడమి చైర్మన్ కొత్త సతీష్‌రెడ్డి, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, కోశాధికారి కనపర్తి రమేష్‌లు అన్నారు. 52వ రాష్ట్ర స్థాయి సీనియర్ హ్యాండ్ బాల్ పోటీలు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని లయోలా జూనియర్ కళాశా లలో సోమవారం రాత్రి ముగిసాయి. పురుషుల ఛాంపియన్‌గా వరంగల్ జట్టు, మహిళా ఛాంపియన్‌గా రంగారెడ్డి జిల్లా జట్టు నిలిచాయి. పురుషుల విభాగంలో హైదరాబాద్ ద్వితీయ, కరీంనగర్ తృతీయ స్థానం సాధించగా మహిళల విభాగంలో వరంగల్ ద్వితీయ, కరీంనగర్ తృతీయ స్థానాలు సాధించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యాండ్‌బాల్ క్రీడాకారులు ఇటీవలి కాలంలో వివిధ సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్లకు ఎంపిక చేశామన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు ట్రోఫీలను ప్రదానం చేశారు. కార్యక్ర మంలో పోటీల పరిశీలకులు దీపక్ ప్రసాద్, కరీంనగర్ జిల్లా యువజన క్రీడాధికారి శ్రీకాంత్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సంజీవ్ కుమార్, ఎస్‌వీజేసీ విద్యా సంస్థల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, హరికృష్ణ, లయోల విద్యా సంస్థల ప్రిన్సిపాల్ జోసెఫ్, ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసర వేని లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి నమిలకొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, దుర్గ రాజు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్, ఫిబ్రవరి19: కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో గత నాలుగు రోజుల నుంచి ఖేలో మానేర్ పేరిట నిర్వహించిన వార్షిక క్రీడా పోటీలు సోమవారంతో ముగిసాయి. విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ చెస్, క్యారమ్, డాడ్జ్ బాల్, రన్నింగ్ రీలె తదితర క్రీడల్లో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో క్రీడలకు సైతం ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపల్‌లు రాజు చాకో, సరితారెడ్డి, పీఈటీలు సిలివేరి మహేందర్, తిరుపతి, మహేందర్ నాయర్, జహేద పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 19: నగరంలో విద్యుత్ కొత్త లైన్ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నగరంలో వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు టౌన్ టు ఏడీఈ సుధీర్ కుమార్ తెలిపారు. శ్రీరాంనగర్, ఆదిత్యనగర్, విశ్వవిద్యాలయం, విద్యానగర్, కొత్త యస్వాడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

నియామకం

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి19: తెలంగాణ రాష్ట్ర డొమెస్టిక్ చెస్ సంఘ సంయుక్త కార్యదర్శి జిల్లాకు చెందిన కంకటి అనూప్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని బ్రెస్టెన్ స్కూల్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో అనూప్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా అమిత్‌పాల్‌సింగ్, వై సమీర్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనూప్ కుమార్‌ను డివైఎస్‌ఓ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్ధన్‌రెడ్డి అభినందించారు.

సమ్మక్క భక్తులకు వసతులు కల్పించాలి

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 19: నగరంలోని రేకుర్తిలో సమ్మక్క జాతరకు వచ్చే భక్తులకు వసతులు కల్పించాలని బీజేపీ సీనియర్ నాయకులు దుర్గం మారుతి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. మ్మక్క జాతర ఏర్పాట్లతో పాటు శాశ్వత ప్రాతిపదికన స్నానాల గదులు, టాయిలెట్స్, గదుల నిర్మాణాలు, తాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. రేకుర్తిలోని సర్వే నెంబర్ 55లో ఉన్న 16.08 గుంటల భూమి చుట్టు సర్వ చేయించి పూర్తి భూమిని సమ్మక్క సారలమ్మ దేవతలకు పట్టా మంజూరీ ఇప్పించాలని కోరారు.

ఎస్‌యూలో నియామకాలపై విచారణ జరిపించాలి

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 19: కరీంనగర్ శాతవాహన విశ్వ విద్యాలయంలో కొత్త జీఓ 1222 ద్వారా అక్రమంగా నియామ కాలు చేశారని, దీనిపై విచారణ జరిపి నియామకాలు, పదోన్నతులు నిలిపివేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మునిగంటి అనిల్ సోమవారం ఫిర్యాదు చేశారు. ఎస్‌యూ వైస్ చాన్స్‌లర్ మల్లేశం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, గత ప్రభుత్వంలోని పెద్దల అండదండలతో అక్రమంగా జీఓ 1222ను తీసుకువచ్చి ఖాళీ పోస్టులు లేకున్నప్పటికీ అక్రమ నియామకాలు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలాసత్పతి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 19: ప్రజావాణికి వచ్చే అర్జీదారులకు సంబంధించిన సమస్య లను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను అప్పటి కప్పుడు పరిష్కరించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర ్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ప్రజావాణిలో మొత్తం 186 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'దుకాణాలను స్థానిక వ్యాపారులకే కేటాయిస్తాం'

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19: నగరంలోని సివిల్ హాస్పిటల్ సమీపంలో నగరపాలక సంస్థ ద్వారా నిర్మించిన దుకాణాలు (మడిగెలు)ను స్థానికంగా ఉపాధి కోల్పోయిన చిరు, వీధి వ్యాపారులకు ప్రాధాన్యతగా కేటాయిస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక భగత్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మేయర్ సునీల్‌రావును స్మాల్ ట్రేడర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ ప్రాంతానికి చెందిన వీధి, చిరువ్యాపారులు కలిశారు. ఉపాధి కోల్పోయిన తమకే దుకాణాలను కేటాయించి తిరిగి ఉపాధి కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉపాధి కోల్పోయిన పేదవారికి తిరిగ కేటాయిస్తామని స్పష్టం చేశారు. షెట్టర్ల నిర్మాణం సమయంలో ఉపాధి కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతే మిగలిన వాటిని పేదవారికి కేటాయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడిని నిరసిస్తూ ఆందోళన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఫొటో వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 19: ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా రాప్తాడు బహిరంగ సభను కవర్ చేయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని ఖండిస్తూ నగరంలోని తెలంగాణచౌక్ వద్ద ఫొటో వీడియో జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలి పారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ.షుకూర్ మాట్లా డుతూ ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడం అమా నుషం అన్నారు. ఫొటో అండ్ వీడియో జర్నలిస్ట్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వడ్లూరి నరేష్ మాట్లా డుతూ విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడం శోచనీయమన్నారు. కార్య క్రమంలో ఫొటో వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు ఎండీ షుకూర్, ప్రధాన కార్యదర్శి నరేష్ వడ్లూరి, వైస్ ప్రెసిడెంట్ దాడి సంపత్ కుమార్, ట్రెజరర్ జన్నారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ సలీం, అసోసి యేషన్ కార్యవర్గ సభ్యులు సదా నందం, దండు సంపత్, ఎండీ నయీం, సుధాకర్, అంజయ్య, సుధాకర్, అనిల్ కుమార్, సుధీర్,మహిధర్, మోసిన్ పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



ర్యాలీ ప్రారంభిస్తున్న హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం నగరంలో హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ కార్యాలయం వద్ద ర్యాలీని జిల్లా సంయో జక్ బెజ్జంకి శ్రీకాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు గరిమెళ్ళ శశి, పెండోట రాజు, బూత్కూరు సాయికిరణ్, కొమురవెల్లి శివకృష్ణతో పాటు లడ్డూ ముందడా, పెద్దపల్లి జితేందర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌రూరల్: రేకుర్తిలో బీజేపీ దళితమో ర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి చత్రపతి శివాజి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్ర మంలో బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ పూర్ణచందర్‌రెడ్డి,దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఎర్రోళ్ల ప్రశాంత్, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగుల వెంకటేష్ గౌడ్, బూత్ అధ్యక్షుడు పింగిలి ప్రతాప్‌రెడ్డి, నాయకులు బుర్ర సాయిరాంగౌడ్, కామెర లక్ష్మణ్, గాలిపెల్లి శ్రీనివాస్, సంజీవ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: గట్టుబూత్కుర్‌లో శివాజి విగ్రహం వద్ద మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి నివాసంలో నిర్వ హించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమా వేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, వైస్ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, దామోదర్, సురేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూరాబాద్: బోర్నపల్లిలో శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆవి ష్కరించారు. కార్యక్రమంలో ఆరె కులస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జమ్మికుంట రూరల్: ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కాట్మాండి మహేందర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. కార్య క్రమంలో శివన్న బాబురావు, నాగేశ్వర్‌రావు, రామరావు, కిషన్‌రావు, ప్రభాకర్, షాకర్మన్, రాములు, బుజంగరావు, తిరుపతి పాల్గొన్నారు.

వీణవంక: చల్లూరు గ్రామంలో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షు డు రామిడి ఆదిరెడ్డి, నాయకులు మాడ సాధవరెడ్డి, పొదిల రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: పచ్చునూర్, లింగాపూర్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జ యంతి సందర్భంగా ఆ యన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రవీణ్, క్రాంతి, శివకుమార్, రాజిరెడ్డి, సంతోష్‌కుమార్, శంకర్, సుదర్శన్, సతీష్, బాబు, రాములు, లక్ష్మణ్‌కు మార్ తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలో శివాజీ జయంతి వేడుకలు నిర్వహిచారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు పోలోజు సంతోష్‌కుమార్, పైడిపల్లి శ్రీని వాస్, రజినీకాంత్, మొగిలి, తిరుపతి, అనిల్, రమేష్, పవన్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆరె సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు, నియోజకవర్గ ఇన్‌చార్జీ ఇంగిలే ప్రభాకర్, ఆరే యువజన సంఘం అధ్యక్షుడు గైకోడి రాజు, ఇరువాల రమేష్, తిప్పారపు విజయ్, రవీందర్, సంతోష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భూవివాదంలో పరస్పర దాడులు

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 19: జమ్మికుంట మండ లం మాచనపల్లి గ్రామంలో అన్నదమ్ముల కుటుంబాల మధ్యన పావుగుంట భూమి విషయంలో పరస్పరం కత్తులు, కర్రలతో దాడులు చేసుకున్న సంఘటనలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. బండి మహేశ్వరి, బండి నరేష్, బండి రాజు, బండి కొంరయ్య, బండి స్వరూపలపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

డీటీసీగా బాధ్యతల స్వీకరణ

తిమ్మాపూర్, ఫిబ్రవరి19: ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ (డీటీసీ)గా పి పురుషో త్తం మండలంలోని జిల్లా రవాణా శాఖ కార్యలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి కరీంనగర్ డీటీసీగా విధులు నిర్వహించిన మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. వరంగల్‌లో డీటీసీగా విధులు నిర్వర్తిస్తున్న పి పురుషోత్తంను కరీంనగర్ జిల్లాకు బదిలీ చేశారు. సోమవారం ఆయన విధుల్లో చేరగా పలువురు అభినందించారు. కార్యక్రమం లో మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు టి రవికుమార్, బి శ్రీకాంత్ చక్రవర్తి, అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి

రామడుగు, ఫిబ్రవరి 19: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందనే మనోవేదనతో అనారోగ్యానికి గురైన రామడుగు మండలంలోని షానగర్ గ్రామానికి చెంది న ఆటో డ్రైవర్ జంగిలి శ్రీనివాస్(38) సోమవారం మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం.. శ్రీనివాస్ పదేళ్లగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం మహి ళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అవకాశం కల్పించడంతో ఆటోకు గిరాకి తగ్గింది. కుటుంబాన్ని ఎలా పోషించేదని కొన్ని రోజులుగా మనస్తాపం చెందుతున్నాడు. ఈ నేపథ్యం లో అనారో గ్యానికి గురయ్యాడు. పది రోజుల క్రితం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొం దుతూ సోమవారం మృత చెందాడు. మృతుడికి భార్య మంజుల, ఇద్దరు కూతుళ్లు, వికలాం గుడైన తండ్రి ఉన్నారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

చిగురుమామిడి, ఫిబ్రవరి 19: మండలంలోని ఒగులాపూర్ గ్రామానికి చెందిన బోయిని మల్లయ్య (65) అనే వృద్ధుడు మానసిక స్థితి కోల్పోయి, అనారోగ్య సమస్యతో సోమవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై బండి రాజేశ్ తెలిపారు. మల్లయ్య నాలుగు నెలలుగా అనారోగ్య సమస్యతో ఇబ్బందుల పడుతున్నాడు. చికిత్స తీసుకున్నా నయం కాకపోవడంతో ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరాములపల్లి ప్రథమ సర్పంచ్ మృతి

రామడుగు, ఫిబ్రవరి 19: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ మొదటి సర్పంచ్ సంటి రాజయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీరాములపల్లి గ్రామ ప్రథమ సర్పంచ్‌గా, గంగాధర మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా గతంలో ఆయన పని చేశాడు. ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి 2009 వరకు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని మృతి

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 19: కరీంనగర్‌లోని బైపాస్‌రోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని వాసాని దియా పటేల్(19) మృతి చెందింది. గుజరాత్‌కు చెందిన దియా పటేల్ తండ్రి వాసాని జగదీష్ పటేల్ కుటుంబంతో కొన్ని సంవత్సరాల నుంచి కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్‌లో నివాసం ఉంటూ స్థానికంగా కట్టెకోత మిషన్‌లోపని చేస్తున్నాడు. మృతురాలు దియా పటేల్ కరీంనగర్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. దియా పటేల్ సోమవారం ఉదయం 8 గంటలకు గోపాల్‌పూర్‌లోని ఇంటి నుంచి స్కూటీపై కళాశాలకు వెళుతుండగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి సర్కిల్ వద్ద 14 టైర్ల లారీ దియా పటేల్ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. బైక్‌ను దాదాపు 30 మీటర్ల దూరం వరకు లారీ ఈడ్చుకుపోయింది. దీంతో దియాపటేల్ తల, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా 9 గంటలకు మృతి చెందింది. జగదీష్‌కు ఇద్దరు కూతుళ్ళు, ఒక కొడుకు ఉండగా ఈ ప్రమాదంలో మరణించిన దియాపటేల్ పెద్ద కూతురు. మృతురాలి తండ్రి జగదీష్ ఫిర్యాదుతో ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

యువతి అదృశ్యం

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 19: కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్నట్లు చెప్పిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామం బుగ్గరాజేశ్వర తండాకు చెందిన యువతి అజ్మీర సుజాత ఈనెల 17 నుంచి కనపడకుండా పోయిందని కుటుంబ సభ్యులు ఒకటో టాణాలో ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. బుగ్గరాజేశ్వరతండాలో ఉంటున్న సుజాత ఈ నెల 13న ఆమె బంధువు అనారోగ్యానికి గురికాగా కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వెంట వచ్చిందని, ఆ తరువాత 17న సుజాత హైదరాబాద్‌కు వెళతానని చెప్పగా ఆమె బంధువు కరీంనగర్ బస్టాండ్‌లో బైక్‌పై దించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఆమె 2 సెల్‌ఫోన్‌లు స్విచాఫ్ ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు అదృశ్యం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

బావపై బావమరిది దాడి

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 19: కోతిరాంపూర్‌కు చెందిన తాటిపేర్ల సర్వరాములుపై ఆయన బావమరిది తాళం చెవితో దాడి చేసి గాయపరచినట్లు బాధితడు ఒకటో టాణాలో ఫిర్యాదు చేశాడు. సమ్మక్క పండుగకు ఎందుకు రాలేదని దూషిస్తూ తన బావమరిది ఎడెల్ల అనిల్ దాడి చేశాడని, అతనితో తనకు ప్రాణభయం ఉందని ఫిర్యాదుతో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

'సమ్మక్క జాతరకు సెలవులు ఇవ్వాలి'

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19: రాష్ట్రంలో ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు రెండు రోజుల సాధారణ సెలవులు ఇవ్వాలని టిపిటియు రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కె.సారయ్య ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. గిరిజనుల మనోభావాలను కూడా పరిగణలోకి తీసుకొని గిరిజనుల అత్యంత వైభవంగా జరుపుకునే ఈ జాతరకు కూడా సెలవు ప్రకటించాలని కోరారు. గత ప్రభుత్వం సెలవు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపిస్తూ కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా సెలవులివ్వాలని కోరారు.

● సంక్షిప్త సమాచారం..

● కరీంనగర్ రూరల్: నగరంలోని తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు దనపురి సాగర్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ, సంస్థ సభ్యులు బోడ చైత్ర, కె మన్‌సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● గణేశ్‌నగర్: బీసీ కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు కుంటున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు.

● జమ్మికుంట రూరల్: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,150 రూపాయలు పలికింది. సోమవారం మార్కెట్ యార్డుకు 69మంది రైతులు 908క్వింటాళ్ల విడి పత్తి, ఆరుగురు రైతులు ఏడు క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు.

● శంకరపట్నం: కొత్తగట్టు గుట్టపై వెలసిన శ్రీమత్స్య గిరీంద్రస్వామి కల్యాణం మంగళవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బం దులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి తెలిపారు.

- మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలోని ఓ రైతుకు చెందిన విద్యుత్ మోటర్ ఆదివారం రాత్రి చోరీకి గురైంది. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

● వీణవంక: మండలంలోని చల్లూరులో నూతనంగా నిర్మించిన మహా గణపతి పార్వతి దేవి సమేత మహాలిం గేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహో త్సవంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● హుజూరాబాద్: హుజూరాబాద్ ఎంవీఐగా కంచె వేణు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

- హుజూరాబాద్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పని చేసే ఖదీర్ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైనందున టౌన్ సీఐ బొల్లం రమేశ్ శాలువాతో సన్మానించారు.

● హుజూరాబాద్ లీగల్: హుజూరాబాద్ కోర్టులో వాహనాల పార్కింగ్‌కు మార్చి 1న వేలం పాట నిర్వహి స్తున్నట్లు కోర్టు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

● శంకరపట్నం: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీం ద్రస్వామి దేవస్థానంకు హుజూరాబాద్ వాస్తవ్యులు పద్మజ- శ్రీని వాస్‌రావు దేశముఖ్ హుండీ బహూకరించారు.

● జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో రెండు రోజులుగా ఎన్‌పీ హెచ్ ఎమ్ శాస్త్రవేత్త డాక్టర్ ఉదయబాను ఆధ్వర్యంలో శిక్షణ పొందిన రైతులు, డీలర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.

- పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై అధికారులతో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

● తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ గ్రామం లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మం జూరు చేసిన 5లక్షలు, ఎన్ఆర్‌జిఈఎస్ నిధులు 5లక్షల రూపా యలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి ప్రారంభించారు.

● గన్నేరువరం: గన్నేరువరం నుంచి కరీంనగర్‌కు లోయర్ మానేరు డ్యాంపై బ్రిడ్జి నిర్మించాలని బ్రిడ్జి సాధన జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్, పుల్లెల రాములు, గుండ వెంకటేశం, ప్రవీణ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరంకు 2022-23 సంవ త్సరానికి గాను జిల్లా పాస్ట్ గవర్నర్ రిక్కల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పలు అవార్డులను సోమవారం అందజేశారు.

● రామడుగు: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ విద్యాసం స్థల విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఫౌండే షన్ స్వచ్ఛం ద సంస్థ ఆధ్వర్యంలో అవార్డులను అందజేశారు.

● చొప్పదండి: చొప్పదండి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ పృథ్వీ రెడ్డి ప్రేరణ తరగతులను నిర్వహించారు.